


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి



శనివారం 7 జూన్ 2025 6 పేజీలు

### నవోదయ విద్యాలయం తరగతులకు

# ఆటంకాలు ఉండొద్దు

- మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ ఏడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం డైట్ కాలేజీని సందర్శించి, తరగతుల నిర్వహ ణకు అనువైన పరిస్థితులు, అందుబా టులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించడం జరుగుతుందని, రెండు సెక్షన్లలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు (మిగతా 2లో)





# నేడే బక్రీద్ పండుగ

- ఈద్ ప్రార్థన కోసం ముస్తాబైన ఈద్గాలు
- భక్తి శ్రద్ధలతో పండుగ వేడుకలు

**సూర్య నాగిరెడ్డిపేట్**

ముస్లింలు ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్ ) పండుగను శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం జిల్హిజ్జా మాసంలోని పదవ తేదిన ముస్లింలు బక్రీద్ పండుగ వేడుకలను జరుపుకుంటారు. బక్రీద్ పర్వదినం రోజున ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని పొలిమేరల్లో ఉన్న ఈద్గాలకు వెళ్లి ఈద్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేస్తారు. 2లో



# బడిబాటకు వేళాయె..

**సూర్య- నవీపేట్**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వాహణకు ఉపాధ్యాయులు సన్నద్ధమయ్యారు. ఈనెల 19 వరకు మండలంలో కొనసాగే బడిబాట కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యలను చేస్తు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. శుక్రవారం మండలంలో గల అన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మొదటిరోజు బడిబాటలో గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. గ్రామసభలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థుల తదితరుల భాగస్వామ్యం చేశారు. శనివారం ఇంటింటికి తిరుగుతూ పిల్లలను గుర్తించి నవీకరిస్తారు.




### ఇందిరమ్మ ఇండ్లు

# దేశానికే ఆదర్శం

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య- బిక్కనూర్**

ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిద్ద హరిజనవాడ, కుమార్ గల్లి ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసెడింగ్ కాపీలను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూమ్‌ల పేరిట నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరి కూలిపోయాయని, అప్పటి ప్రభుత్వం దోచుకునేందుకే డబుల్ బెడ్ రూములు నిర్మించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు చెల్లిస్తున్నట్లు, ఇప్పటికే నియోజకవర్గంలో మూడు వేల 28 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించారని, త్వరలో 472 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇంది రమ్మ ఇండ్ల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ (మిగతా 2లో)



### ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన

# జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్య రెడ్డి



**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఫుట్ పెట్రోలింగ్ గురువారం రాత్రి నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ఈ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. రానున్న బక్రీద్ పండుగ (మిగతా 2లో)

# నేడే బక్రీద్ పండుగ



**సూర్య ,నాగిరెడ్డిపేట్**

ఈద్గాలకు వెళ్లలేని వారు ఆయా మసీదుల వద్ద ఈద్ నమాజ్ ప్రార్థనలు చేస్తారు. బక్రీద్ పండుగ రోజున ముస్లింలు ఉదయాన్నే గుసుల్ స్నానం ఆచరిస్తారు.నూతన వస్త్రాలు ధరించి సుగంధ ద్రవ్యాలు చల్లుకొని, కళ్లకు సుర్మా పెట్టుకుని, తలకు టోపీ ధరించి ముస్లింలందరూ కలిసి ఈద్ నమాజ్ ప్రార్థన కోసం ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ఈద్ నమాజ్ చేస్తారు. మత గురువులు, ఇమాంలు ప్రత్యేక నమాజ్ చదివిస్తారు. అనంతరం సర్వ మానవాళిపైన కరుణ, దయ చూపాలని, అందరినీ సుఖ, సంతోషాలతో ఉంచాలని,నరకం నుంచి విముక్తి కలిగించాలని, స్వర్గాన్ని ప్రసాదించాలని అల్లాహ్ ను ప్రార్థిస్తారు. నమాజ్ ప్రార్థనల అనంతరం కుల మతాలకు అతీతంగా ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెబుతారు.బక్రీద్ పండుగ సందర్భంగా మేకలు, గొర్రెలు, ఎద్దులు ఇతర జంతువులను ముస్లింలు ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఆర్థికంగా ఉన్న ప్రతీ ముస్లిం బక్రీద్ పండుగ రోజు జంతువులను ఖుర్బానీ ఇస్తారు. ఖుర్బానీ ఇచ్చిన జంతువు మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని నిరుపేదలకు, రెండో భాగాన్ని బంధువులకు పంచి మూడో భాగాన్ని ఖుర్బానీ ఇచ్చిన కుటుంబ సభ్యులు వాడతారు. అందుకే బక్రీద్ పండుగను ఖుర్బానీ పండుగగా వ్యవహరిస్తారు.బక్రీద్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనల కోసం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మండలాల్లోని వివిధ మండలాల్లోని ఈద్గాలు ముస్తాబైయ్యాయి.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఈద్గాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# కానిస్టేబుల్ రాకేశ గౌడ్‌పై సస్పెషన్ వేటు

### - చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదు- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బాధ్యతారాహిత్య ప్రవర్తన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ యస్. రాకేశ్ గౌడ్ గురువారం రోజున ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం ఆదేవిధముగా మద్యం సేవించి ప్రయాణించడంతో తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిదిలో వాహనం ప్రమాదానికి గురీ కావడముతో చెక్ చేయగా శ్వాస పరీక్షలో అధిక మద్యం స్థాయి నిర్ధారణ కావడం జరిగింది. పోలీస్ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన రాకేశ్ గౌడ్ పై సంబంధిత పోలీసు స్టేషన్ యస్ఐ నివేదిక పంపడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,. రాకేశ్ గౌడ్, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ: " పోలీసు శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉంది. పోలీస్ ప్రవర్తన నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తించిన, ఉల్లంఘించిన వారిపై శాఖపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా చర్యలు చేసిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు"అని హెచ్చరించారు.

# 79 మంది హెూంగార్డులకు కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

### - ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

### - జిల్లా ఎస్పియం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాపోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర %్యూూ% కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్ లేదా వివిధ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు బదిలీలు చేయడం జరిగింది. సంబంధిత హెూంగార్డుల విల్లింగ్ స్టేషన్లు మరియు వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హెూంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని



సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల హెూంగార్డులు జాగ్రత్తగా, నీతి మరియు నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. హెూంగార్డులను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు.తమ కొత్త నియామక ప్రాంతాల్లో హెూంగార్డులు మరింత నిబద్ధతతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ, హెూంగార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య కామారెడ్డి టౌన్**

పట్టణంలోని రాజీవ్?నగర్ కాలనీలో అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్లకు పైగా పీడీఎస్ బియ్యాన్ని సీసీఎస్ అధికారులు (సి సి ఎస్ ఆఫీసర్స్) శుక్రవారం పట్టుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో రాజీవ్?నగర్ కాలనీలో డీసీఎం వ్యాన్?ను తనిఖీ చేశారు. వాహనంలో 240 బస్తాలు ఉన్నాయని, సుమారు 110 నుంచి 120 క్వింటాళ్ల బియ్యం ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. డీసీఎంను సీజ్? చేసిన అధికారులు వ్యాన్?తో పాటు డ్రైవర్ షేక్ అర్బాస్‌ను కామారెడ్డి పోలీస్?స్టేషన్?కు తరలించారు.



# భూభారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

### - అదనపు కలెక్టర్ విక్టర్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి పథకం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, అదనపు కలెక్టర్ విక్టర్ వివరించారు. శుక్రవారం మండలంలోని గుర్జకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై రైతుల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు సర్వే నంబర్ 22, 84 లలో ఉన్న భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని విన్నపించుకున్నారు. రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరిస్తారని అదనపు కలెక్టర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయం తరగతులకు ఆటంకాలు ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కాలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని, నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యే నాటికి, ఈ నెల 12వ తేదీ లోపు పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని, చెత్తాచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలని అన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో, మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్య రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో అందరూ కలిసిమెలిసి మతసామరస్యాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకొని జిల్లా పోలీస్ శాఖ ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది ఈ క్రమంలో గురువారం రోజు రాత్రి 9 గంటలకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఎస్పీ చైతన్య రెడ్డి ఇతర పోలీసు సిబ్బంది సుమారు 170 మందితో కలిసి కామారెడ్డి పట్టణంలోని ఫుడ్ పెట్రోలింగ్ కవాతు నిర్వహించడం జరిగింది రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ఫుడ్ పెట్రోలింగ్ ముఖ్యమైన అన్ని ప్రాంతాల గుండా వెళ్లడం జరిగింది పట్టణంలోని ప్రధాన కోడళ్ళు మసీదులు మార్కెట్ ప్రాంతాలు బస్టాండ్ ప్రదేశాలలో పోలీస్ జాగ్రత్తలు భద్రత ఏర్పాట్లను ఎస్పీ ప్రత్యక్షంగా సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న బక్రీద్ పండుగను సంతోషంగా అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ఆయన సూచించారు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ ఫుడ్ పెట్రోలింగ్ ద్వారా మేమున్నామని భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు ప్రజలందరూ సహకరించాలని ఉద్దేశంతో ఎవరైనా చట్టా ఇద్దరికీ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా ఎల్లారెడ్డి మరియు బాన్సువాడ పట్టణ కేంద్రాలలో కూడా సంబంధిత డిఎస్పీలు ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బందితో కలిసి ఫుడ్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్పీ చైతన్య రెడ్డి తో పాటు సిఐలు చంద్రశేఖర్ చంద్రశేఖర్ రెడ్డి రామన్ ఎస్సైలు ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడి ఏకగ్రీవం

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా భురోల్ల ధర్మపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.బీజేపీ మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రతివార్డ్ లో ఇంటింటికి వెళ్లి చెప్పాలి

**- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం రోజున దేవునిపల్లి మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపంలో పట్టణఉపాధ్యక్షులు చిన్నోళ్ల రజనీకాంత్ రావు అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ విపుల్ జైన్ మాట్లాడుతూ మోది ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా సాధించిన విజయాలు పట్టణంలోని 49 వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాసన సభ్యులు గా ఎన్నికైన నాటి నుండి అవినీతి రహిత కామారెడ్డి గా, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ అవినీతి రహిత భారత్ గా స్కాం లు లేని భారత్ గా ముందుకు సాగుతుందని ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పట్టణ ఉపాధ్యక్షులు రజనీకాంత్ రావు ప్రత్యేక అతిధులుగా మాజీ కౌన్సిలర్ అవధూత నరేందర్, మాజీ కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్,నాయకులు నెట్టు రఘు ప్రతాప్ నేత తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**సూర్య కమ్మర్‌పల్లి**



కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ ఆఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు కట్ట నారాయణ, కనక గంగారాం, కోయాల్కర్ రాహుల్, పెద్ది సత్తన్న,మరియు ఇతర లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో చెక్కులు పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేవతి గంగాధర్ సీనియర్ నాయకులు లింగారెడ్డి,శ్రీను, శ్రీధర్, ధర్మయ్యతో పాటు లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య కమ్మర్‌పల్లి**



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయులు శుక్రవారం కళాశాల ఆవరణలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కళాశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు వైష్ణవి మాట్లాడుతూ కళాశాలలో అన్ని సబ్జెక్టుల కు సంబంధించి ప్రభుత్వం ఊధ్యాయులను ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో నియమించడం జరిగిందని అన్ని రకాల ఉచిత పాఠ్యపుస్తకాలు, వసతులు ఉన్నాయని అదే విధంగా ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటే ఇంటర్ పూర్తయిన తర్వాత ఇంజనీరింగ్ లో కానీ మరి ఎలాంటి పోటీ పరీక్షల్లో అయినా ఎలాంటి ఫీజు రీయంబర్స్మెంట్ కట్టవలసినటువంటి అవసరం ఉండదని ఇలాంటి అవకాశాన్ని ప్రతి యొక్క విద్యార్థిని,విద్యార్థులు సద్విన యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధు,రాజ్ కుమార్, గంగాధర్,మహేందర్,గంగారాం,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా

**- దోమకొండ ప్రజల ఆవేదన**

**సూర్య దోమకొండ**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో స్థానిక చాముండేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి మూలమలుపుగా ఉండే ఈ రహదారి రోడ్డుపై గుంతలు పడి రహదారి పూర్తిగా చెడిపోవడంతో దోమకొండ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కురిసిన భారీ వర్షానికి గుంతలు పడడంతో రోడ్డు పూర్తిగా చెడిపోయింది. ఈ మార్గం గుండా సిద్దిపేట దుబ్బాక బిబిపేట్ సిరిసిల్ల నిజాంపేట్ భూంపల్లి మండలాలకు ఎక్కువగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు అయితే గుంతలు ఏర్పడిన చోట ఒక్క బోర్డులో ఉంచి చేతులు కలుపుకుంటున్నారు తప్ప రోడ్డుపై గుంతలు పూడ్చి మరమ్మత్తులు పనులు మాత్రం చేపట్టడం లేదని పలు రావేదన వ్యక్తం చేస్తున్నారు ప్రమాదాలు జరిగితేనే పట్టిం చుకుంటారా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా ప్పటికీ ఎలాంటి నష్టం వాటిల్లకం ముందే అధికారులు గుంతలు పుడిచి వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలి

**సూర్య- భిక్కనూర్**



బిజెపి పార్టీని క్షేత్రస్థా యిలో మరింత బలోపేతం చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు కుంట లక్ష్మా రెడ్డి పార్టీ నాయకులకు పిలుపుని చ్చారు. శుక్రవారం మండల కేంద్ర ంలో బిజెపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, బసవ రెడ్డి, చిన్నోళ్ల శంకర్, జైపాల్,లింగారెడ్డి, రామ చంద్ర,రంజిత్,బాల్ లింగం, ఏకనాథ్,సుధాకర్, విలాస్ రెడ్డి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

**సూర్య- నవీపేట్**



భూభారతి గ్రామసభల ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి న్యాయం చేస్తామని, గ్రామాలలో గల రైతులు రెవెన్యూ సదస్సుల ను వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో గల జన్నేపల్లి రైతు వేదిక, అభంగ పట్నం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా జన్నేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభను జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలి ంచారు. వ్యవసాయ భూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంవత్సరాల తరబడి పరిష్కా రం కాకుండా ఉన్న వ్యవసాయ భూ సమస్యలను భూభారత చట్టం ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జన్నేపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులు రాగా అందులో 5 సాదా బైనామా దరఖాస్తు ఉన్నాయి. అభంగపట్నం గ్రామ రెవెన్యూ సదస్సులో 87 దరఖాస్తులు రాగా 18 సాదా బైనమా దరఖాస్తులు ఉన్నాయని తాహాసిల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో ఉప తాహాసిల్దార్ రంజిత్ కుమార్ తో పాటు రెవిన్యూ సిబ్బంది రైతులు సంజీవరావు, పిఎసిఎస్ డైరెక్టర్ రమణారావు, లక్ష్మణరావు, వీరేందర్ రావు, భూమయ్య, బంగారు సాయిలు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు

**సూర్య- బాన్సువాడ.**

ముస్లింలకు పర్వదినమైన బక్రీద్ ను ముస్లిం సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎండి దావీద్ ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని ఏ మతానికి సంబంధించిన పండగ అయినా హిందూ ముస్లింలకు పండగే అన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరు శాంతి సామరస్యాలతో పండగలు జరుపుకుంటారన్నారు. బాన్సువాడ పట్నంతో పాటు నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ ఆయన పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యోగా చేయండి... ఆరోగ్యంగా ఉండండి

**సూర్య- బాన్సువాడ**




వయసుకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం బాన్సువాడ ప్రభుత్వ యునాని వైద్యశాల యోగాచార్యులు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. యోగ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా శుక్రవారం బాన్సువాడ లో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ ఆదేశం మేరకు రాబోయే 11వ, అంతర్జాతీయ యోగా దినోత్సవం చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు యోగా దశాబ్ది ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సోషల్ మీడియా మాధ్యమంగా ప్రతి వ్యక్తికి యోగా సమాచార చేరాలనే ఉద్దేశంతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. యోగా తో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరితో చర్చించి వారి సందేహాలను తీర్చారు. సాత్విక ఆహారం,అనుకూల విహారం, హితమైన వ్యవహారం, క్రమశిక్షణ, సహిత సమయపాలనం, శారీరక మానసిక మంచి ఆరోగ్యఫలం గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఏరియా హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజిరెడ్డి, కౌన్సిలర్లు, ఆస్పత్రి సిబ్బంది, నాయకులు నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనకు 11 ఏళ్లు పూర్తి ఆయన చేసిన సేవలు ఎనలేనివి

**- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పల్వంచ మండల కేంద్రంలోని రెడ్డి కమ్యూనిటీ భవనంలో మండల అధ్యక్షుడు పోసు అనిల్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరూ కావడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానిగా గత 11 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా, రక్షణ పరంగా, దౌత్య పరంగా, ఆర్థికంగా భారత దేశంను ప్రపంచంలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. మెక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల రూపకల్పన ద్వారా భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన, వచ్చే పది సంవత్సరాలలో ప్రతి ఒక్కరికి ఇల్లు, ప్రతి ఇంటికి తాగు నీరు, ఇలా అనేక లక్ష్యాలతో మోది ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ విషయాలు గ్రామ గ్రామాన ప్రజలకి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నేతృత్వంలో కామారెడ్డి లో అవినీతి రహిత పాలన, దేశంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో అవినీతి రహిత పాలన గురించి ప్రతి ఒక్కరికీ వివరించాలని అన్నారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి

**- ఎంఈఓ రాజా గంగారెడ్డి**

**సూర్య- బిక్కనూర్**



బడిఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని మండల విద్యావనరుల అధికారి రాజా గంగారెడ్డి మండల ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతొ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యేటట్లు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యను వారికి వివరించాలని సూచించారు. ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనాథ్, గ్రామపంచాయతీ కార్యాలయ నిర్వహణ అధికారి మహేష్ గౌడ్, ఐకెపి ఎపిఎం సాయిలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయక గిరిజను లను ఎన్కౌంటర్ చేయడం మోడీకే చెల్లుతుంది

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పష్య పద్మ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ. cpi. కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా. cpi. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు. పశ్య పద్మ గారు హాజరై వారు మాట్లాడుతూ. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వము కగారి పేరుతో మావోయిస్టు పార్టీ కేంద్రకం కమిటీ కార్యదర్శి కంబాల కేశవరావ్ చర్చల ప్రతినిధి సుధాకర్లను అనేకమంది మావోస్తులను చంపడం సరైనది కాదని వారిని చర్చలకు జరిపి సమస్య పరిష్కరించాలని ప్రజాస్వామ్య వ్యవస్థ లో చంపే హక్కు ఎవరికీ లేదని చర్చించకుండా చర్చలు జరుపకుండా అమెరికా సామ్రాజవాద విధానాలను మనదేశంలో కొనసాగిస్తున్నారని అలాగే అడవిలో ఉన్న ఖనిజ సంపద రంగురాళ్లు ఇతర సంపదను అంబానీ ఆదానిలకు అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టారని అక్కడున్న ఆదివాసులను వేలాది గ్రామాలను ఖాళీ చేపిస్తే కగార్ పేరుతో అమాయకులైన గిరిజనులను మహిళల పైన అత్యాచారాలు జరిపి ఎన్కౌంటర్ల పేరుతో బిజెపి ప్రభుత్వం పూకుంటుందని ఆమె అన్నారు. అదేవిధంగా దేశంలో సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాన్ని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని భారతదేశానికి ట్రంపు ప్రధానిగా పనిచేస్తున్నారని అమాయకులైన




టువంటి నిరుపేద ప్రజలపై తుపాకుల రాజ్యం కొనసాగుతుందని మావోయిజం కమ్యూనిజం లేని నిజం మార్క్సిజన్ అంతరించిందని అనడం సరైనది కాదని మావోయిజం లేని నిజం మార్క్సిజం ఎప్పటికీ అంతరించదని ఇప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ముందుకు నడుస్తుందని పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఇప్పటికైనా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఉన్న పార్టీలు స్పందించి పార్టీతో చర్చలు జరపాలని ఈ సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారం అవుతుందని కానీ నరేంద్ర మోడీ అమిత్ షా అమెరికా సామ్రాజ్యవాద విధానాలను కొనసాగిస్తున్నారని ఒక దిక్కు బిజెపి ఆర్ఎస్ఎస్ దేశంలో వసున్మాదం ప్రచారం తగ్గడం వల్ల ప్రజల చూపు లు మార్చడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి మత సంస్థలు హిందూ ముస్లిం క్రైస్తవులు మధ్య మత సమస్యలు తీసుకువచ్చి దేశంలో నిత్యావసర వస్తువులు పెరుగుతున్న యువతకు గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ప్రతి వ్యక్తి అకౌంట్లో 14 15 లక్షలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్ల లక్షల రూపాయల సంపదలను దేశం నుండి 14 మంది మార్వాడి గుజరాత్ బిజెపి నాయకులు దేశం విడిచి పారిపోయారని వారిని ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వము పట్టుకోలేదని అదేవిధంగా జంకాశ్మీర్లో ఉగ్రవాదులు దాడి చేస్తే ఉగ్రవాదాన్ని నిర్ణయిస్తానని ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదని వారిపై దాడి చేయకుండా అమాయకులైన మావోయిస్టు పార్టీ పైన ప్రాణాలతో పట్టుకొని చంపడం జరుగుతుందని రాజ్యాంగబద్ధంగా ఈ హక్కు బిజీ ప్రభుత్వానికి ఎవరిచ్చారు అని ఆమె అన్నారు ఇప్పటికైనా దేశంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకుండా యువత సమస్యలు ప్రజల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్తులో జరగబోయే ఆందోళనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సిపిఐ జిల్లా నాయకురాలు రాజమణి జిల్లా నాయకులు శంకర్ దేవయ్య ఈశ్వర్ మల్లేష్ హనుమాన్లు ప్రవీణ్ నరేష్ శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఎంఈఓ తిరుపతిరెడ్డి

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా విద్యనందిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించారన్నారు. బడి ఈడు ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శుక్రవారం ప్రారంభించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఊరేగింపులు తీసి ప్రభుత్వ పాఠశాలల పైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీల సమావేశాలు నిర్వహించి ఆవాస ప్రాంతాల్లో ఉన్న బడేటి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వివరించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలను పాఠశాలకు చేరడం జరిగిందన్నారు. ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు విద్యార్థులకు సంబంధించిన నోట్ బుక్స్ కూడా పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం కొనసాగుతుందని, తెలుగు మీడియం చదువుకోవాలి అనే వారికి తెలుగు మీడియం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనతో పాటు మౌలిక వసతులు క్రీడ ప్రాంగణాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని విద్యార్థులకు అందేలా నిరంతర పర్యవేక్షణ కూడా ఉంటుందని, విద్యా సంవత్సరం లో జరిగే విద్యాబోధనపై, నిరంతర పర్యవేక్షణలో విద్యావ్యవస్థ కొనసాగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్యను కూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో ఐఎఫ్ బి ప్యానల్ లతో కూడిన టీవీలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు .వీటి ద్వారా డిజిటల్ విద్యను ప్రోత్సహించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక స్థాయిలో కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. వడ్డేపల్లిలో గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి పాఠశాల విద్యార్థులు చిన్నారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని ప్రమీల, ఎంపీడీవో గంగాధర్, ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, ఈ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశం ఉపాధ్యాయులు భాస్కర్ గౌడ్ ,రాజు, బాలరాజు రమేష్ బాబు, సిఆర్పిలు పి. నర్సింలు, బి శ్రీధర్ కుమార్, ఎం వరలక్ష్మి ఉపాధ్యాయులు, వడ్డేపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హనుమంతు, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, సవిత, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# రాజంపేట లో బడిబాట గ్రామ సభ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమం సందర్భంగా బడిబాట గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడంలో బడిబాట కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. అలాగే బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలకు చేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తు మెరుగుపరచాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, గ్రామ నాయకులు, విద్యా



కార్యదర్శులు, మహిళా సంఘాలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు..

# లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పత్రాల అందజేత


**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారు లకు పట్టాలను పంపిణీ చేసినట్లు మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు సిహెచ్ రాములు తెలిపారు. మండలంలోని దుపల్లి లో 30 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇంది రమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకంతో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టు కునేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైనటువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాబన్న,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జి లక్ష్మణ్ , సోనారీ గంగాధర్, నంగి గంగాధర్, అహ్మద్ , షేక్ హైమద్, సాయిలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి

**సూర్య- బాన్సువాడ**



గ్రామంలో ఉన్న విద్యార్థులు ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాల లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకు నేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ ముఖ్ అన్నారు.బాన్సువాడ మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట కార్య క్రమం చేపట్టారు. గ్రామంలో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభు త్వపాఠశాలలోవిద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధ, శేఖర్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ నూతన కార్యవర్గం

**సూర్య- బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి పలు సూచనలు చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరేలా కృషి చేయాలన్నారు.పార్టీసిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలన్నారు. బిజెపి కార్యకర్త అంటేనే క్రమశిక్షణ కు మారు పేరన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీపార్టీబలోపేతానికి కృషి చేయాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి ఆధ్వర్యంలో మండల బీజేపీ నూతన కమిటీని ప్రకటించారు.పట్టణ ప్రధాన కార్యదర్శులుగా చిరంజీవి, ఉమేష్, ఉపాధ్యక్షులుగా గజ్జల మహేష్, కొట్టం రామకృష్ణ, కొనాల విజయలక్ష్మి, గుడుగుట్ల అనిల్, పట్టణ కోశాధికారిగా సిద్ధి బాలరాజ్ నియమితులయ్యారు.

# విద్యుత్ స్తంభాల టాక్స్ రద్దు చేయాలని వినతి

**సూర్య- నవీపేట్**



మండలంలో గల వివిధ గ్రామాలకు చెందిన కేబుల్ టీవీ ఆపరేటర్ లు విద్యుత్ స్తంభాల చార్జీలను పూర్తిగా రద్దు చేయాలని విద్యుత్ ఏడిఈ ప్రశాంత్ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్లు మాట్లాడుతూ. కేబుల్ ఆపరేటర్ లుగా జీవనం సాగిస్తూ ప్రజలకు ఆనందాన్ని పంచేందుకు ప్రతిరోజు 24 గంటలు కష్టపడుతూ కేబుల్ టీవీ ప్రసారాలను అందజేస్తూ చిరు సంపాదనపై ఆధారపడి జీవిస్తుంటామని, అలాంటి మా బతుకులను విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాల టాక్స్ ను బలవంతంగా వసూలు చేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కేవలం దీనిపైన ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్న మేము మా కష్టార్జితాన్ని విద్యుత్ స్తంభాల టాక్స్ కింద చెల్లిస్తే మా యొక్క భార్య, పిల్లలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆంధ్రప్రదేశ్ లో రద్దు చేసిన విధంగా తెలంగాణలో విద్యుత్ స్తంభాల టాక్స్ రద్దు చేయాలని కోరినారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో తుకారం, నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేందర్, శ్రీధర్ చారి, విజయ్ కుమార్, ఇస్మాయిల్, ప్రశాంత్, హన్మండ్లు,గంగన్న, శేఖర్, రాజు, సంజీవరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలి

**-ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలని మండల అభివృద్ధి అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఎంఆర్సి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారని మండల విద్యాధికారి షౌకత్ అలి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ లకు,గ్రామ సమైక్యమైన సభ్యులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం అర్హత కలిగినటువంటి



ఉపాధ్యాయులచే ఉచిత నాణ్యమైన విద్య బోధన చేస్తారన్నారు.ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న విద్యార్థులకు దుస్తులు,మధ్యాహ్న భోజనం,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,స్కాలర్షిప్ ఇతర సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల చదువుకునే విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం లింగంపేట్ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలు సౌకర్యాలను తెలియజేస్తూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో తప్పకుండా చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్ నాయక్, ఉపాధ్యాయులు సిద్దికి, సంతోష్, నర్సింలు, రజనీకాంత్, యూసుఫ్, శ్రీనివాస్, దామోదర్, సాయన్న,పారు,పంచాయతీ ఈవో శ్రవణ్ కుమార్, ఎమ్మార్సీ సిబ్బంది స్వప్న, రాజు, గంగాధర్, సత్యనారాయణ, విజయ్, రాజు, ఆంజనేయులు, ఐకేపీ సిసి మేయర్,అంగన్వాడి టీచర్లు ఇందిర, విజయలక్ష్మి, బాబమ్మ, అనురాధ,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ కొడుకుకు - పోలీస్ బైక్ ఇచ్చిన కానిస్టేబుల్

**సూర్య - మోపాల్**

పౌరులు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే పోలీసులు జరిమానావి ధిస్తారు. అయినా మార్పు రాకపోతే కేసులు చేస్తారు. నిజామాబాద్ నగరంలో శుక్రవారం జరిగిన ఓ ఘటన చర్చనీయాంశంగా మారింది. ప్రజలు నిబంధనలు పాటించేలా చూడాలసిన పోలీస్ కానిస్టేబుల్, ప్రభుత్వం కేటాయించిన వహనాన్ని తన కొడుకుకు ఇచ్చాడు. తీరా అతడు మైనర్ కావడం, పోలీసులకు చిక్కడం చర్చకు దారి తీసింది. కమిషనరేట్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఘని ఏకంగా తన మైనర్ కొడుకుకు డిపార్టుమెంటు చెందిన బైక్ ఇచ్చాడు.




నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో పోలీసులు తనిఖీలు చేపట్టగా సదరు బాలుడు పోలీస్ బైకును నడుపుతూ పట్టు బడ్డాడు. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి బైకును సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు.అయితే ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి. మైనర్ డ్రైవింగ్ విషయంలో సీపీ సాయి చైతన్య సీరియస్ గా ఉన్నారు. ఆయన ఆదేశాల మేరకు పోలీసులు నిత్యం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేస్తు న్నారు. మైనర్ డ్రైవింగ్ వాహనాలను సీజ్ చేస్తున్నారు. అంతే కాకుండా మైనర్లను పట్టుకొని వారితో వినూత్న ప్రచారం చేయిస్తున్నారు. పట్టు బడిన వారితోనే ప్రజల్లో అవగాహన కల్పిస్తు న్నారు. ఇలా మైనర్ డ్రైవింగ్ విషయంలో పోలీస్ శాఖ సీరియస్ గా వ్యవహరిస్తున్న కానిస్టేబులే తన మైనర్ కొడుకుకు టూ వీలర్ ఇవ్వడం, అది డిపార్టుమెంటుకు సంబంధించిన బైకు కావడం చర్చ నీయాంశంగా మారింది.

## 24 కేసులలో నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్న బబ్లూ అరెస్ట్

**- సీసీఎస్,ఎస్ పీ**

**సూర్య - మోపాల్**

24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఇష్యు అయి తిరుగుతున్నటువంటి పాత నేరస్థుడిని పట్టుకున్నట్లు నిజామాబాద్ సీసీఎస్. ఎస్ పి నాగేంద్ర చారి తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న టువంటి మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లా దెగ్లూరు తాలూకా ఖానాపూర్ గ్రామానికి చెందిన బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్న బాబు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



బబ్లు కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించిన చిక్కడం లేదు. బబ్లు పై ఇప్పటి వరకు 24 వారెంట్లు ఇష్యు కావడం కాగా నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యకు సమాచారం రాగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాద్ సీసీఎస్,పోలీసులు బబ్లుని చాకచక్యంగా పట్టుకోవడంలో నిజామాబాద్ సీసీఎస్, ఎస్పీ నాగేంద్ర చారి,సీసీఎస్ సీఐ సురేష్ లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.

## బోర్లంలో బడిబాట

**సూర్య - బాన్సువాడరూరల్.**

బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ




సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు. ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం అన్ని వసతులు కల్పిస్తున్నారు అన్నారు. పాఠశాలలో గత నెల రోజులుగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు నిర్వహించారు. పదిమంది నిరుపేద విద్యార్థులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ, గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మన్నె విటల్, పద్మ శ్రీనివాస్, సరిత, హమీద్, నరసింహాచారి, రత్నయ్య, గంగాధర్ ఇతరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పే సహకారం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో "వికసిత్ భారత్ సంకల్ప్ సే సహ కారం" కార్యక్రమాన్ని బీజేపీ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత అక్కగారు మాట్లాడుతూ, గత 11



ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందినదని, ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్ఠ పెరిగిందని పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఇంటింటికీ, గడపగడపకూ తీసుకెళ్లే సంకల్పంతో పని చేస్తామని తెలిపారు.మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమైన పథకాలు, యువత, మహిళలు, రైతులు, పేదలకు ఉపకరిస్తున్న విధానాలు, డిజిటల్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్ర మంలో మండల బీజేపీ అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ గంగారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సంధ్య బాలరాజు, మండల వికసిత్ భారత్ ఇంచార్జ్ పిట్ల శీను, బీజేవైఎం మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయి రెడ్డి, రమేష్ రావు, దగ్గి నరేష్, బల్ల కిషోర్, గిరిధర్ రావు, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ బాల్స్ తయారీ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ పరిధిలో దోమల నివారణకు ఆయి ల్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, సిబ్బందిచే ఆయిల్ బాల్స్ తయారు చేయించి వాటిని పారిశుధ్య చర్యల భాగంగా వినియోగి స్తున్నట్లు తెలి



పారు. ఆయిల్ బాల్స్ నీటి ఉపరితలంపై నూనె పొరను ఏర్పరచి దోమల లార్వా అభివృద్ధిని అడ్డుకుంటాయని చెప్పారు. ఈ పద్ధతి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు ఉపయోగపడుతుందన్నారు. నగరాల్లో విజయవంతంగా అమలవుతున్న ఈ మోడల్‌ను గ్రామాల్లోనూ అమలు చేస్తామని పేర్కొన్నారు.

## విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలో శుక్ర వారం టాస్క్ ఫోర్స్ బృందం పలు విత్తనాల (సీడ్) దుకాణా లను ఆక స్మికంగా తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో డీలర్ల స్టాక్ రిజిస్టర్లు, సీడ్ స్టాక్ నిల్వలు, అమ్మకాలు వంటి



వివరాలను పూర్తిగా పరిశీలించారు. సరైన ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో గుర్తించేందుకు డీలర్లను ప్రశ్నించారు. స్టాక్ వివరాలను రెగ్యులర్‌గా నమో దు చేయాలని, విత్తనాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు, వ్యవసాయ శాఖ సంచాలకురాలు కే. అపర్ణ, రాజంపేట మండల వ్యవసాయ అధికారి, ఏఎస్ఐ పాల్గొన్నారు.

## బోదేపల్లి లో రెవెన్యూ సాధస్సు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగం లో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని వారి సమస్యలను నివృత్తి



చేసుకోవ డం జరిగింది. మండల రెవెన్యూ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ తమ యొక్క భూభాగం యొక్క సమస్యలను తెలుసుకునే వేదికగా రెవిన్యూ సదస్సు రైతులకు ఎంతగానో ఉపయోగపడిం దన్నారు . ఈరోజు జరిగిన సదస్సులో 64 మంది రైతులు తన భూభాగం యొక్క వివాదాన్ని దరఖాస్తు చేయడం జరిగిందని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**సూర్య మాక్లూర్**

యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసు కుంది.ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన రేవర్ల శ్రీకాంత్ (29) గత కొంత కాలంగా హార్వెస్టర్ డ్రైవర్ గా పనిచేస్తు న్నాడు. తనకు వచ్చే జీతాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకపోనందున జీతం డబ్బులు ఏం చేస్తున్నావని కుటుంబ సభ్యులు



అడగగా ఆ విషయాన్ని జీర్ణించుకోలేని శ్రీకాంత్ చింతల చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ నూతన మండల కార్యవర్గం ఎన్నిక

**సూర్య,బీర్కూర్**

భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గానికి శుక్ర వారం రోజు మండల అధ్యక్షుడు నాగేళ్ల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా మల్లెల యోగేష్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వడ్ల బస్వరాజ్, సుధాకర్ ను నియమించడం జరిగిందని అలాగే 35 మందితో



కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైనటువంటి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. మాపైన నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీని ప్రతి గ్రామంలో అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు.

## లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నగేష్ నియామకం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మండల కేంద్రానికి చెందిన ఇస్మాయిపేట్ నగేష్ కుమార్ ను శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారికంగా నియమించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. లింగంపేట్ మండలంలోని పార్టీకి సంబంధించిన సామాజిక మాధ్యమంలో ప్రతి కార్యక్రమ సమాచారం



అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నగేష్ సేవలను గుర్తించి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించిందన్నారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నాకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ హర్షణీయం

**బీబీపేట్ (సూర్య)**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించి ప్రజాపాలన లో పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, పేదలకు సన్నబియ్యం అందుతోందన్నారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే ఒక్కో పథకాన్ని అమలు చేస్తు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందన్నారు 2025 ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఉచితంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు ప్రజాపాలన లో కుటుంబంలో ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తూ పేద ప్రజల కడుపు నింపుతొందన్నారు ఉచిత సన్నబియ్యం పంపిణీ పేద ప్రజలకు ఉపశమనం కలిగించే పథకంగా నిలుస్తోందని పేదల ఆత్మగౌరవానికి ఈ పథకం ప్రతీకగా నిలవడమే కాకుండా పేదలకు పెద్దపీట



వేసిందనడానికి ఇదే నిదర్శనమన్నారు గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కావడం మూడు నెలల రేషన్ ఉచిత సన్న బియ్యం ఒకేసారి జూన్ నెలలో అందించడం పట్ల సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## అంబేద్కర్ పాదాల వద్దకు కొత్తజంట

**సూర్య- నవీపేట్:**



రాజ్యాంగ రూపకర్త ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న నూతన వధూవరులు నేరుగా ఆయన పాదాల చెంతకు చేరారు. కాళ్లు మొక్కి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కొత్తగా పెళ్లయిన వధూవరుల జంట ఇష్టదైవాలకు, పెద్దలకు నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకోవడం సంప్రదాయం. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని పెద్దలు ఆశీర్వచనాలు అందజేస్తుంటారు. కానీ ఈ కొత్త జంట అంబేద్కర్ ఆశలను స్ఫూర్తిగా తీసుకున్న అభ్యుదయవాదులు. పెళ్లయిన వెంటనే నేరుగా అంబేద్కర్ పాదాల చెంతకు చేరి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, కాళ్ళు మొక్కి, పాలాభిషేకం చేశారు. వివరాల్లోకెళ్తే మండలంలో గల అబ్బాపూర్ (బి) గ్రామానికి చెందిన వరుడు ఈర్నాల సంతోష్ కి, లింగాపూర్ గ్రామానికి చెందిన వధువు శారదకు గురువారం వివాహం జరిగింది. అంబేద్కర్ ఆశలను ఆదర్శంగా తీసుకున్న వధూవరులకు గురువారం పెళ్లి జరగగా, శుక్రవారం వరుడి గ్రామంలో రెండు రోజుల క్రితం ఆవిష్కరించిన అంబేద్కర్ విగ్రహం వద్దకు నూతన వధూవరులు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆయన ఆశీర్వాదం పొంది విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. నూతన వధూవరులు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశీర్వాదం తీసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సంగతి తెలిసిన చాలామంది ఆ యువ జంటపై ప్రశంసల వర్షం కురిపిస్తుంది.

## ఆలయ నిర్మాణానికి జాగృతి అధ్యక్షురాలు కవిత చేతుల మీదుగా 2 లక్షల11వేల విరాళం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జాగృతి యువజన విభాగం కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ 2 లక్షల 11 వేల రూపాయల విరాళాన్ని శుక్రవారం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దురిశెట్టి అశోక్,గౌరవ అధ్యక్షుడు పోతగోని శంకర్ గౌడ్,కోశాధికారి గుజ్జరి మారుతి,కార్యవర్గ సభ్యులు రాజారం బాలయ్య, పోగుల సాయిరాం,సుప్పాల నారాయణ,గుండ బాల్ కిషన్,బైరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీ కొని వ్యక్తికి గాయాలు

**సూర్య మాక్లూర్**

బస్సు ఢీ కొని ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు స్థానిక ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని మెట్టు గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై తల్వేద గ్రామానికి చెందిన చిన్నగంగారెడ్డి బైకుపై మాక్లూర్ వైపు నుండి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో తీవ్రగాయాల య్యాయి. చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చిన్న గంగారాం అన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు

## భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**సూర్య నిజాంసాగర్**



గ్రామాల్లో భూములకు సంబంధించిన భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని మాగి గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులకు పరిష్కార కేంద్రాలుగా ఉన్నాయన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు చేసుకున్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు.రెవెన్యూ సదస్సులొ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును వివరాలను తహసిల్దార్ బిక్షపతికి అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ కు సూచించారు. సదస్సులకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ నల్ల వాగు నీటి సంఘం మాజీ అధ్యక్షులు రామా గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, రెవెన్యూ సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

**సూర్య మాక్లూర్**




రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలం మామిడిపల్లిలో మండల అధ్యక్షురాలు మాదారి మమత ఆధ్వర్యంలో శుక్రవారం కార్యశాల నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు “మా కే నామ్ పే ఏక్ పేడ్”కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మొక్కలు నాటారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.లేనిచే బూటకపు హామీలను ఎండగడత మాన్నారు.రాబోయే 25 రోజులు బీజేపీ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కులకర్ణి అనిల్,గంగోని సంతోష్, గంగాధర్, శివలాల్, గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ ఒడ్డేన్న,సత్యనారాయణ,రత్నాకర్, సురేష్, రాజేశ్వర్,ప్రవీణ్,అశోక్,శ్రీనివాస్,రాజు,గంగాధర్,రాజేందర్ రెడ్డి, సంజీవ్,లక్ష్మణ్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు

**సూర్య- బాన్సువాడ.**

ముస్లింలకు పర్వదినమైన బక్రీద్ ను ముస్లిం సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎండి దావీద్ ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని ఏ మతానికి సంబంధించిన పండగ అయినా హిందూ ముస్లింలకు పండగే అన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరు శాంతి సామరస్యాలతో పండగలు జరుపుకుంటారన్నారు. బాన్సువాడ పట్నంతో పాటు నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ ఆయన పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు లింగంపేట్ విద్యార్థులు ఎంపిక

**సూర్య,లింగంపేట్**





లింగంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్స్ స్కాలర్షిప్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయు రాలు శోభారాణి తెలిపారు. మండలంలోని పరుమల్ల గ్రామనికి చెందిన సౌమ్య, లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన భవానిలు 8 వ తరగతి చదువుతున్న వీరికి నెలకు1000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలు 12 వ తరగతి వరకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ వస్తాయని ఆమె పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**- డిప్యూటీ తహసీల్దార్ పద్మలత**

**సూర్య మాక్లూర్**



భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం అవుతుందని మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మలత అన్నారు.శుక్రవారం మండలంలోని వల్లాభపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు.భూ సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకున్న వారి సమస్యలను రికార్డ్ చేసుకొని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు.ఈ నెల 16 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయండి... ఆరోగ్యంగా ఉండండి

**సూర్య- బాన్సువాడ**

వయసుకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం బాన్సువాడ ప్రభుత్వ యునాని వైద్యశాల యోగాచార్యులు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. యోగ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా శుక్రవారం బాన్సువాడ లో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ ఆదేశం మేరకు రాబోయే 11వ, అంతర్జాతీయ యోగా దినోత్సవం చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు యోగా దశాబ్ది ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.సోషల్ మీడియా మాధ్యమంగా ప్రతి వ్యక్తికి యోగా సమాచార చేరాలనే ఉద్దేశంతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. యోగా తో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరితో చర్చించి వారి సందేహాలను తీర్చారు. సాత్విక ఆహారం,అనుకూల విహారం, హితమైన వ్యవహారం, క్రమశిక్షణ, సహిత సమయపాలనం, శారీరక మానసిక మంచి ఆరోగ్యఫలం గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఏరియా హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజిరెడ్డి, కౌన్సిలర్లు, ఆస్పత్రి సిబ్బంది, నాయకులు నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనకు 11 ఏళ్లు పూర్తి ఆయన చేసిన సేవలు ఎనలేనివి

**- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**

నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పల్వంచ మండల కేంద్రంలోని రెడ్డి కమ్యూని టీ భవనంలో మండల అధ్యక్షుడు పోసు అనిల్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరూ కావడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానిగా గత 11 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా, రక్షణ పరంగా, దౌత్య పరంగా, ఆర్థికంగా భారత దేశంను ప్రపంచంలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. మెక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల రూపకల్పన ద్వారా భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన, వచ్చే పది సంవత్సరాలలో ప్రతి ఒక్కరికి ఇల్లు, ప్రతి ఇంటికి తాగు నీరు, ఇలా అనేక లక్ష్యాలతో మోది ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ విషయాలు గ్రామ గ్రామాన ప్రజలకి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నేతృత్వంలో కామారెడ్డి లో అవినీతి రహిత పాలన, దేశంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో అవినీతి రహిత పాలన గురించి ప్రతి ఒక్కరికీ వివరించాలని అన్నారు.